వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, ఆయా పార్టీల కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు.

\- సాక్షి నెట్‌వర్క్



భానుపురి (సూర్యాపేట) : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు వెంకన్నయాదవ్



సూర్యాపేట : పట్టణంలోని గ్రేడ్ -1శాఖ గ్రంథాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, తదితరులు



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది



చివ్వెంల(సూర్యాపేట) : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రంగారావు



ఆత్మకూరు (ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు, సిబ్బంది



నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు



భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ జన సమితి కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ



తుంగతుర్తి సివిల్‌కోర్టులో జెండావిష్కరణ చేస్తున్న జడ్జి ప్రశాంతి



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జెండావిష్కరణ చేసి జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుక, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది



తిరుమలగిరిలో గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



నాగారం : పోలీస్‌స్టేషన్‌లో జెండావిష్కరణ చేస్తున్న ఏఎస్‌ఐ వెంకటయ్య



మద్దిరాల : వేషధారణలో నృత్యం చేస్తున్న సెయింట్ పీటర్స్ విద్యార్థులు



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



మద్దిరాల : జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రజాక్

క్లుప్తంగా

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : మహాలక్ష్మి పథకంలో ఎదురవుతున్న సమస్యలు, ఓటీ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్‌కు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. నూతన డ్యూటీ చార్ట్‌లో అందరికీ స్పెషల్ ఆఫ్‌లు వచ్చే విధంగా లింగ భేదం లేకుండా చూడాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, భాను, యాదగిరి, లింగయ్య, సురేష్, యుగేందర్, శోభన్, శ్రీనివాస్, సురేందర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి సన్మానం



విద్యార్థినిని సన్మానిస్తున్న సర్పంచ్ సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని వేములకొండ సుప్రీయ ఇటీవల జరిగిన వాలీబాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైంది. దీంతో శుక్రవారం పాఠశాలలో విద్యార్థినికి ప్రశంసాపత్రం, షీల్డ్‌లను సర్పంచ్ పాలెల్లి సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో రత్నం లక్ష్మాజీ, మాజీ ఎంపీపీ మల్లేశం, వెంకన్న, ఉప్పలయ్య, సంతోష్, కర్నాకర్‌రెడ్డి, నాగరాజు, హెచ్‌ఎంలు చాంప్లనాయక్, రవీందర్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న దాతలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తొండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో 100మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్, రామచంద్రం గౌడ్, సోమేష్, పోతరాజు ముత్తయ్య, పాఠశాల హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళీ, జానిబేగం, అనితాకుమారి ఉన్నారు.

పెద్ద బాలశిక్ష పుస్తకాల అందజేత



విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకాలను అందజేస్తున్న కృష్ణ

నాగారం : మండలంలోని ఫణిగిరి జెడ్పీ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 1967–68లో పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెండెం కృష్ణ శుక్రవారం రూ.20వేల విలువ గల 80పెద్ద బాలశిక్ష పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పెద్ద బాలశిక్ష పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పాఠశాలల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కన్యాకుమారి పాఠశాలకు బీరువాను బహూకరించారు. అనంతరం వారిని పాఠశాల బృందం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గట్టు నర్సింహారావు, హెచ్‌ఎం నారాయణ, పీఈటీ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కుటుంబానికి పరామర్శ



శివకుమార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పాల్వాయి శివకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, గోసుల విజయ్‌కుమార్, కాటబత్తిని లక్ష్మీనర్సు, నాయకులు ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఇమ్మడి సోమనర్సయ్య

తిరుమలగిరి (తుంగతుర్తి) : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణతంత్ర భారతదేశంలో బీఆర్.అంబేద్కర్ పాత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దామెర శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రెహమాన్‌అలీ, మందడి పద్మారెడ్డి, జిలుకర శ్రీనివాస్, గంజి దుర్గాప్రసాద్, రవికుమార్, జానయ్య, నిర్వాహకులు కందుకూరి నరేష్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నాగారం : మండలానికి నేడు ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నట్లు ఎంపీడీఓ జి.శోభారాణి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి రానున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీఓ ధార శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వర్దెల్లి రాములు మృతి ఉద్యమాలకు తీరనిలోటు

నూతనకల్ : తుంగతుర్తి మండలంలోని కరివిరాల కొత్తగూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు వర్దెల్లి రాములు మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు కందాల శంకర్‌రెడ్డి, తొట్ల ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిన్ననాటి నుంచే రాములు కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించి పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడారని అన్నారు. చివరిదాక కమ్యూనిస్టుగా ఉండి ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సమావేశంలో సీపీఐ, సీపీఎం నాయకులు తొట్ల అచ్చయ్య, యానాల వెంకట్‌రెడ్డి, రవి, నర్సిరెడ్డి, లింగయ్య తదితరులు ఉన్నారు.

కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డేగల వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి సూర్యాపేటకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీకి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

● ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో పెన్షనర్ పితామహుడు డీఎస్ నకారా విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నకారా విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం పోరాడిన మహానీయుడని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం చెల్లించేదే పింఛన్ అని అన్నారు. ఉద్యోగి ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య జీవితం సుఖ, సంతోషాలతో జీవించేందుకు పెన్షన్ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు ఎమ్మెల్యే సామేల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్‌రావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పి.సంతోష్, కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, తిరుమలప్రగడ కిషన్‌రావు,



తుంగతుర్తిలో డీఎస్ నకారా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

ఓరుగంటి సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగులు, పులుసు పుల్లయ్య, యాదగిరి, సోమయ్య, లింగయ్య, తాటి విజయమ్మ, అంతయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ

మండల పరిధిలోని ఏనెకుంటతండాకు చెందిన బానోతు అమ్మ, జ్యోత్స్న ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే మందుల సామేల్ బాధితుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు దొంగరి గోవర్ధన్, తిరుమలప్రగడ కిషన్‌రావు, సత్యనారాయణ, రాంబాబు తదితరులు ఉన్నారు.

కోదండరాంకు ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షనీయం

మద్దిరాల : మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాంకు కాంగ్రెస్ అధిష్టానం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షనీయమని కాంగ్రెస్ యువజన నాయకుడు వల్లపు రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొమ్ము వెంకన్న, భూతం చలం, మామూనూరి ఉపేందర్, ధనియాల శంభయ్యనాయుడు, లింగయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న వల్లపు రమేష్‌యాదవ్

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి శుక్రవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఈ పోటీలు నిర్వహించారు. ఫైనల్ పోటీల్లో 15 టీంలు పాల్గొనగా తమ పాఠశాలకు చెందిన సృజన్, సునందు, శాశ్వత్‌లు మూడోవ స్థానంలో నిలిచారని చెప్పారు. ఈ సందర్భంగా ఇన్కాయిస్ సంస్థ డైరెక్టర్ టీఎం. బాలకృష్ణ నాయర్ విద్యార్థులకు రూ.2వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఉత్తమ ఉద్యోగిగా లక్ష్మణ్



ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన తిరుమలగిరి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న అంగోతు లక్ష్మణ్‌కు జిల్లా కేంద్రంలో ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ వెంకట్‌రావు, పక్కన ఎస్పీ రాహుల్‌హెగ్డే

పిడమర్తి వెంకన్న నేటి యువతకు ఆదర్శం

ఆత్మకూర్ (ఎస్) : పీడిత ప్రజల పక్షాన పోరాడి అమరుడైన పిడమర్తి వెంకన్న నేటి యువతకు ఆదర్శమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇస్తాళపురం గ్రామంలో వెంకన్న 32వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభలో డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇస్తాళపురం గ్రామం అనేక విప్లవ ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉందని, భూస్వామ్య, పెత్తందారీ వ్యతిరేక పోరాటాలు జరిగాయన్నారు. పిడమర్తి వెంకన్న పాలేరు జీవితాన్ని వదులుకొని అసమానతలు లేని వ్యవస్థ కోసం, సమ సమాజం కావాలని జనగామ ప్రాంతానికి పార్టీ పూర్తి కాలపు కార్యకర్తగా వెళ్లి దళ కమాండర్ స్థాయిలో ఎదిగాడని తెలిపారు. కార్యక్రమంలో ఇరుగు నవీన్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు తడకమల్ల సంజీవ్, పార్టీ సబ్ డివిజన్ నాయకులు ఎర్ర ఉమేష్, సంజీవరెడ్డి, బండి రవి, పీవైఎల్ మండల నాయకులు ఇరుగు సురేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పుల్లూరు సింహాద్రి, భరత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో మహబూబ ఉర్సు ప్రారంభం



పెన్‌పహాడ్ : గంధంను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దర్గా నిర్వాహకులు



పెన్‌పహాడ్ : మహబూబ దర్గా వద్ద జనసందోహం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మహబూబ దర్గా ఉర్సు శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ దర్గాకు పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ నుంచి గంధం తీసుకొచ్చి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి దర్గాలో సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉర్సుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గోపగాని వెంకటేషం, గోపగాని సందీప్, హుస్సేన్, గుర్వయ్య, సైదులు పాల్గొన్నారు.

చిన్నదర్గా ఉర్సు ప్రారంభం

అర్వపల్లి : అర్వపల్లిలో గల హజ్రాత్ ఖాజా నసీరోద్దీన్‌బాబా సమీపంలోని సయ్యద్ జాన్‌పాక్ షాహిద్‌ఖాజా మోయినోద్దీన్ దర్గా (చిన్న దర్గా) ఉర్సు శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్దదర్గా నుంచి గంధం పాత్రలు, చాదర్లను చిన్న దర్గాకు ఉర్సు నిర్వాహణ కమిటీ చైర్మన్ వెన్న శ్రీకాంత్‌రెడ్డి, సాయినిఖిల్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఊరేగింపుగా తీసుకెళ్లి బాబాకు సమర్పించారు. అలాగే బాబా సమాధిపై చాదర్లు ఉంచి ప్రార్థనలు చేశారు. ఉర్సు సందర్భంగా నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో దర్గా వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో ముజావర్ మమ్మద్ అబ్దుల్ రహమాన్, జానీ, రబ్బానీ, బషీర్, అక్బర్, రహమత్, భక్తులు పాల్గొన్నారు.



అర్వపల్లి : చిన్నదర్గాకు గంధం ఊరేగింపుగా తీసుకెళ్తున్న నిర్వాహకులు